

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 03 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	43.0°	23.4°
సూర్యాపేట	44.5°	34.0°
యాదాద్రిభువనగిరి	42.5°	32.0°

చింతలపూడి రాములు జీవితం ఆదర్శనీయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మాజీ సర్పంచ్ చింతలపూడి రాములు జీవితం ఆదర్శనీయమని సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో రాములు వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ సర్పంచ్‌గా రాములు పని చేసే కాలంలో పేదలకు ఇండ్లు ఇప్పించడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడశ్రీనివాస్, చింతలపూడి విద్యాకర్, ఎల్లావుల రమేశ్, సీత,సీహెచ్.విజయ, కొండ రమేశ్, ప్రసాద్,వెంకట్‌రెడ్డి,ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నాది పేద కుటుంబమే.. ఎంతో కష్టపడి చదివా

- గురి పెట్టి చదివితేనే లక్ష్యం సాధ్యం
- పత్రికల ద్వారా సగానికి పైగా విజయం
- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నాది పేద కుటుంబమే.. కష్టాలంటే ఏంటో తెలుసు.. అవి చూసి తల్లిదండ్రులు పడే బాధ తెలుసు.. అందుకే కష్టపడి చదివి నేడు జిల్లా అదనపు కలెక్టర్ స్థాయికి వచ్చాను. మీరు నాలాంటి పేద పిల్లలే గురిపెట్టి చదివి లక్ష్యాన్ని సాధించి కన్నవారి కలలు సహకారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ విజ్ఞాన కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం చదువుతున్న అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తాను హాస్టల్‌లో ఉండి ఎంతో కష్టపడి చదివానని ప్రతి ఒక్కరు మూస పద్ధతిలో కాకుండా శ్రద్ధతో చదవాలన్నారు. ప్రతి ఒక్కరికి తెలివి ఉంటుందని, దానిని గుర్తించి నిరంతరాయంగా చదవాలని, చదివేప్పుడు ఇతరులతో పోటీ తగదని నాకు నేనే పోటీ అనే భావనతో చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి చదువుకోవడానికి ఒక షెల్టర్ కావాలని ఆ అవకాశాన్ని ఎంవీఎస్ విజ్ఞాన కేంద్రం అందిస్తుందని, షెల్టర్ అందివ్వడమే కాకుండా పేద విద్యార్థులకు కావలసిన పుస్తకాలను ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా ఎంవీఎస్ విజ్ఞాన కేంద్ర నిర్వాహకులను ప్రశంసించారు. జీవితంలో ఎవరు ఓడిపోరని ఎక్కడో అక్కడ స్థిరపడతారని పేర్కొన్నారు. ఎన్ని పనులు చేసిన అంతిమ లక్ష్యంగా గౌరవపద ఉద్యోగం పొందాలన్నదే ప్రతి ఒక్కరి ఉద్దేశం అన్నారు. నేటి విద్యార్థులు చదవడం కంటే వినటానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని అలా కాకుండా చదివి ఆ వెంటనే నోట్స్ రాయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతిరోజు పత్రికలో చదవడం అలవర్చుకోవాలని, పత్రికలు చదవడం ద్వారా సగానికిపైగా లక్ష్యాన్ని సాధించినట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి, కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, బండ శ్రీశైలం, ప్రభావతి, పొట్టబత్తిని యాదగిరి, పాలడుగు నరేష్, పెరిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.34 వేల కోట్లతో సమగ్రాభివృద్ధి

- వ్యవసాయరంగానికి పెద్దపీట
- విద్య,వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- విద్యుత్ రంగంలో సంచలన విజయాలు
- రూ.1,558.18 కోట్లతో వెలుగు జిలుగులు
- 13.2 శాతానికి పెరిగిన రాష్ట్ర వృద్ధి రేటు
- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసింగ్ భేష్
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

గడిచిన తొమ్మిదేండ్లలో రూ.34 వేల కోట్లతో సూర్యాపేట జిల్లా సమగ్రాభివృద్ధికి ఖర్చు చేశామని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.అందులో వ్యవసాయ రంగానికి వాటి అనుబంధ విభాగాలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా,వైద్య రంగంలో విప్లవాత్మక మైన మార్పులకు నాంది పలికారని కొనియాడారు. విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సంచలనాత్మకమైన నిర్ణయాలతో తెలంగాణా రాష్ట్రం యావత్ భారత దేశానికే రోల్‌మోడల్‌గా మారిందన్నారు.తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఆయన ప్రారంభించారు.అంతకుముందు ఆయన పరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు.అనంతరం మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఆచరిస్తుంది...దేశం అనుసరిస్తుందన్న మాటలు నేడు వాస్తవరూపం దాల్చాయన్నారు.అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన దార్శనికతనేకారణమని ఆయన కితాబిచ్చారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 13.02 శాతానికి పెరిగిందన్నారు.అదే సమయంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 10.02 శాతానికి తగ్గిన విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టినా ఆ కుదుపు నుండి అనతికాలంలోనే తెలంగాణా బయటపడి సుస్థిరంగా ముందుకు సాగుతుందన్నారు.అది ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనత మాత్రమేనన్నారు. సీ ఎం కే సీ ఆర్ ముఖ్యమంత్రి కేసీఆర్ సహజంగానే వ్యవసాయం వాటి అనుబంధ సంఘాలకు పెద్ద పీట వేశారని చెప్పారు.రూ.40007 కోట్లను వ్యవసాయం, ఉద్యాన వనాభివృద్ధికి వెచ్చించినట్లు వెల్లడించారు.వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న నీటిపారుదల, ఆయకట్ల అభివృద్ధికి రూ.2,445.47 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.1,558.18 కోట్లు, మిషన్ భగీరథ కు రూ.1,216 కోట్లు,వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రూ.22.50 కోట్లు ఖర్చుపెట్టామని తెలిపారు.అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గడిచిన తొమ్మిదేండ్లలో రూ.984.77 కోట్లు,విద్యాశాఖకు రూ.417.82 కోట్లతో అభివృద్ధి సాధించుకున్నమన్నారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం కేవలం 6 గురుకులాలు ఉన్న సూర్యాపేట జిల్లాలో రాష్ట్రం ఏర్పాటు తరువాత 19 గురుకులాలు,2 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అదే విదంగా షెడ్యూల్డ్ క్యాస్ట్ సేవా సహకార అభివృద్ధి సంఘం నుండిరూ.339.28 కోట్లు, అదే శాఖా ద్వారా సంక్షేమానికి రూ.138.74 కోట్లు ఖర్చు పెట్టామన్నారు.దీంతో పాటుగా గిరిజనాభివృద్ధికి రూ.78.53 కోట్లు ఖర్చు పెట్టగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖా ద్వారా రూ.13.97 కోట్లు,మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 27.13 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన చెప్పారు.మహిళా, శిశు సంక్షేమ, వికలాంగులు, వయోవృద్ధులకు రూ.74.44 కోట్లు,తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావ అనంతరం పురపాలక సంఘాల అభివృద్ధికి రూ.556.57 కోట్లు,పట్టణ పేదరిక నిర్మూలనకు రూ.1456.20 కోట్లు,గ్రామీణాభివృద్ధి కి 6180.90 కోట్లను వెచ్చించామని వివరించారు.మొత్తం రూ.34వేల కోట్లను సూర్యాపేట జిల్లా సమగ్రాభివృద్ధికి ఖర్చు చేసి తొమ్మిదేండ్లలో ఘనసీయమైన పురోగతిని నమోదు చేసుకున్న విషయాన్ని యావత్ ప్రజానీకం గుర్తించాలన్నారు. సూర్యాపేట అభివృద్ధినీ సూక్ష్మంగా పరిశీలిస్తే2014 కు పూర్వం 2014 తరువాత అని చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు.ఇంతటి అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో పాటు అధికారుల నిరంతర కృషి ఉందన్నారు.అంతే గాకుండా శాంతిభద్రతల రంగంలో పోలీసుల పని తీరు భేషుగ్గా ఉందని ఆయన ప్రశంసించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.ఈ సందర్భంగా శకటలా ప్రదర్శన ఆకట్టుకుంది.కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్, బొల్లంమల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌తో పోల్చి చూద్దామా

- ప్రత్యామ్నాయం లేకనే కర్నాటకలో కాంగ్రెస్‌కు పట్టం
- తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కిషన్‌రెడ్డి లేదు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రధాని మోడీ సొంతరాష్ట్రం, 25 ఏండ్లుగా బీజేపీ ఏలుబడిలో ఉన్న గుజరాత్ రాష్ట్రంలో ఉన్న గుజరాత్‌తో పోల్చి చూద్దామా అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు.డబుల్ ఇంజిన్ సర్కార్లు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ గుజరాత్‌లో ఒరగబెట్టింది ఏం లేదని దుయ్యబట్టారు.శుక్రవారం జిల్లాకేంద్రంలో మంత్రి మీడియాతో మాట్లాడారు.ఉద్యోగాల కల్పనపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.మొత్తం బీజేపీ పాలిత రాష్ట్రాలలో కలిపి కూడా గడిచిన 9 ఏండ్లలో తెలంగాణలో ఇచ్చిన అన్ని ఉద్యోగాలు కల్పించలేకపోయారని స్పష్టం చేశారు.సరైన ప్రత్యామ్నాయం లేకనే కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిందన్నారు.కాంగ్రెస్,బీజేపీలకు ప్రత్యామ్నాయం ఉన్న చోట కాంగ్రెస్,బీజేపీయేతరులే విజయం సాధిస్తారన్నారు.తెలంగాణలో ఉనికి కోసమే బీజేపీ పడరానిపాట్లు పడుతుందని ఎద్దేవాచేశారు.తెలంగాణ గురించి మాట్లాడే నైతికత కిషన్‌రెడ్డికి లేదన్నారు.అంతగా ప్రేమ ఉంటే ఇక్కడి అవసరాలకు అనుగుణంగా నిధులు తెచ్చి మాట్లాడితే మీమీద విశ్వసనీయత పెరుగుతుందని, ఇప్పటి వరకైతే క్షేత్ర స్థాయిలో అటువంటిది ఏమి కనపడడం లేదన్నారు.బీజేపీ కుట్రలు తెలంగాణలో పనిచేయవన్నారు.యావత్ తెలంగాణ సమాజం ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే నడుస్తుందని తెలిపారు.అడ్డదిడ్డంగా మాట్లాడితే ఇక్కడి ప్రజలు కర్రు కాల్చి వాత పెడ్తారని, 2014,2018 ఎన్నికల్లో అదే జరిగిందని, 2023 ఎన్నికల్లో అదే జరుగుతుందని మంత్రి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని హెచ్చరించారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన శాసనమండలి చైర్మెన్
- అమరవీరులకు నివాళులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఒక దశాబ్దికాల స్వపరిపాలనలో అంచనాలకు మించి ఎన్నో సాధించి తెలంగాణ కీర్తిని యావత్ ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. ఇదే స్ఫూర్తితో రెట్టింపైన ఉత్సాహంతో అందరు కలిసికట్టుగా శ్రమించి బంగారు తెలంగాణ కలను సహకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమానికి ముందు జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావు, నోముల భగత్, రవీంద్ర కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఆర్. మల్లికార్జునరెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శం

- జాతీయస్థాయిలో రాష్ట్రం అనేక అవార్డులను సాధించింది
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. తదుపరి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయస్థాయిలో రాష్ట్రం వివిధ రంగాలలో అనేక అవార్డులు సొంతం చేసుకుందన్నారు. రాష్ట్రం సాధించిన అవార్డులు సాగుతున్న పరిపాలనకు గీటురాయి అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రణాళిక బద్ధమైన విధానాలను ఆర్థిక క్రమశిక్షణ ప్రజల దీవెనలతో అన్ని రంగాలలో రాష్ట్రం ముందడుగు వేస్తుందన్నారు. 9 ఏండ్ల కాలంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. పథకాల పురోగతి, పేదలకు అందజేయడం, ఆర్థిక అభివృద్ధి పై సభలో వివరించారు.అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, డీసీపీ రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిస్టయ్య, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పీటిసి బీరు మల్లయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



స్వరాష్ట్రంలో... సగర్వంగా.. సాగు

- 26 కు పైగా సంక్షేమ పథకాలు
- పచ్చబడ్డ పల్లెలు
- పెరిగిన పంట విస్తీర్ణం
- వినూత్న కార్యక్రమాలతో దేశానికే ఆదర్శం
- నేడు రైతు దినోత్సవం...

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నాడు సాగునీరు లేక.. విద్యుత్ కోతలతో బీడు పడ్డ భూములు స్వరాష్ట్ర%శీ% ఏర్పాటు జరిగాక పచ్చగా మారాయి. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న సామెతను గట్టిగా నమ్మే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్. అందుకే రాష్ట్రం ఏర్పాటు కాగానే ఆయన దృష్టి ప్రధానంగా రైతు సంక్షేమం పైనే పడింది. రైతు దుక్కి దున్నింది మొదలు పంట కొనుగోలు దాకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం అనేక రకాల పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణనే. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ కాకతీయ, ఇలా పలు రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తు తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఒకటి కాదు రెండు కాదు రైతు సంక్షేమం కోసం 26 పథకాలను అమలు చేస్తోంది. రుణమాఫీ, ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ పథకం రైతు కు మేలు చేస్తున్నాయి. సకాలంలో విత్తనాలు, ఎరువుల పంపిణీ. నకిలీ విత్తనాల సరఫరా పై పీడీ యాక్ట్, సమీకృత మార్కెట్లు, రైతుబంధు సమితులు, రైతు వేదిక లను ఏర్పాటు చేశారు. ధాన్యం నిల్వల కోసం గోదాముల సామర్థ్యం పెంపు, రైతులకు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు, భూ రికార్డుల సమగ్ర సర్వే, అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాల కోసం గొర్రెలు, చేపల పంపిణీ, పాలకు ప్రోత్సాహం, గొర్రెలకు నట్టల నివారణ, సంచార పశు వైద్యశాలల ను ఏర్పాటు చేసింది. ఇలా రైతు సంక్షేమ పథకాలతో నాడు మోడువారిన పల్లెలు నేడు పచ్చబడ్డాయి. దీంతో సమైక్య పాలనలో రైతు ఆత్మహత్యల నుండి స్వరాష్ట్రంలో వ్యవసాయం పండగల మారింది. జిల్లాలో కూడా పంట సాగు పెరిగింది. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికే ఇతర రాష్ట్రాలలో అమలు జరుగుతుండగా అవి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు సంక్షేమ పథకాలతో స్వరాష్ట్రంలో సగర్వంగా సాగు చేసుకునేలా రైతు అడుగులు వేస్తున్నాడు.

తిరోగమనం నుండి పురోగమనం...

నాడు తెలంగాణలో వ్యవసాయ రంగం దండగ అంటే నేడు పండగల మారింది. రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగింది. నాడు వానకాలం పంట విస్తీర్ణం 740655 ఎకరాలు ఉంటే నేడు11,55,020 ఎకరాలకు విస్తరించగా యాసంగిలో నాడు 2,06737 ఎకరాలు ఉంటే నేడు 5,81,620 ఎకరాలకు పెరిగింది. అదేవిధంగా విత్తనాలు, ఎరువుల విషయంలో నాడు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ 3000 కింటాలు, ఎరువు బఫర్ నిలువలు 6000 మెట్రిక్ టన్నులు గా ఉంది. అది నేడు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ 6,800 క్వింటాలు కాగా ఎరువుల బఫర్ నిల్వలు 15 వేల మెట్రిక్ టన్నులకు పెరిగింది. వ్యవసాయ విస్తరణ సేవలో గతంలో మండలానికి ఒకరు లేదా ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉండేవారు. నేడు ప్రతి 5 ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి చొప్పున 140 మంది విస్తరణ అధికారులను నియమించారు. నాడు రైతులకు శిక్షణ ను ఇచ్చేందుకు సదుపాయాలు లేకపోగా ప్రస్తుతం జిల్లాలో ప్రతి క్లస్టర్ కు ఒకటి చొప్పున 140 రైతు వేదికలను ఏర్పాటు చేశారు. గతంలో భూగర్భ జలాలు అడుగంటి కొద్ది పార్టీ నీళ్లతో సాగు గణనీయంగా పడిపోయింది. వ్యవసాయ భూములు బీటలు వారాయి 1,40, 652 ఎకరాలలో సాగులో ఉండేది. మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల పునరుద్ధరణ వంటి అంశాలతో భూగర్భ జలాలు పెరిగి సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. నేడు 504200ఎకరాలకు సాగు పెరిగింది. అప్పట్లో ఫేజ్ ల వారిగా విద్యుత్ సరఫరా జరిగేది. రాత్రివేళ సరఫరా.. రైతు మరణాలతో పాటు వేసిన నాట్లు బీటలు పారేది. ప్రస్తుతం నిరంతరయంగా ఉచిత విద్యుత్ తో పచ్చని పంటలు చేతికి వస్తున్నాయి. గతంలో పంటలను దళారులు కొనుగోలు చేస్తే నేడు రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి, సహకార కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలను చేస్తుంది.

ఆదుకున్న రైతుబంధు...

పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల బారినపడి ప్రాణాలు తీసుకున్నారు. రైతు ఆత్మహత్యలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును 2018లో ప్రవేశపెట్టింది. తీసుకువచ్చిన రైతుబంధు ద్వారా ప్రతి ఏటా రైతుకు ఎకరానికి పదివేల చొప్పున రైతు ఖాతాలో జమ అవుతుంది. నల్లగొండ జిల్లాలో నేటికీ పది విడతల్లో 4,83,179 మంది రైతులకు 5251.96 కోట్లను పంపిణీ చేశారు.

బీమా తెచ్చిన ధీమా...

రైతు అకారణంగా మరణిస్తే కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు రైతు బీమా ను కూడా 2018 వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా రైతు మరణించిన వారంలోనే రైతు కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తారు. ఇన్సూరెన్స్ బీమా మొత్తాన్ని ప్రభుత్వమే రైతు పేరున చెల్లిస్తుంది. నేటికీ నల్లగొండ జిల్లాలో 6161 రైతు కుటుంబాలకు 308.05 కోట్లు పంపిణీ చేశారు.

అనుబంధ రంగాలకు ప్రోత్సాహకం...

గొర్రెల పంపిణీ తో బాసటగా..

వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలను కూడా ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగానే గొర్రెల పంపిణీ తో బాసటగా నిలుస్తుంది. ప్రభుత్వం మొదటి విడత గొర్రెల పంపిణీలో జిల్లాలో 28236 యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో ఒక్కొక్క యూనిట్ కు 20 గొర్రెలు, ఒక పొట్టేలును అందించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం 265 కోట్ల రూపాయల సబ్సిడీని అందించింది. రెండో విడతలో 37078 యూనిట్లను పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 466 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం కేటాయించింది.

నేడు రైతు దినోత్సవం...

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. జిల్లాలో ఉన్న 140 క్లస్టర్ల లో కార్యక్రమాలను నిర్వహించేందుకు ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ఎమ్మెల్యే తో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అధికారులు రైతులు ఎడ్లబండ్లపై తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతు వేదికల వద్ద రైతులకు భోజనాలను ఏర్పాటు చేసి వారితో కలిసి సహపంక్తి భోజనాలను చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం రంగ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించనున్నారు.

'హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ



సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో బజార్ హమాలీలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలిలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. హమాలి కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి ప్రభుత్వం నుంచి రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రకాల హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం గుర్తింపు కార్డులివ్వాలన్నారు. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డు సివిల్ సప్లై బేవరేజస్ ఎలక్ట్రిసిటీ స్టోర్ ఎఫ్‌సీఐ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భీమగాని గణేష్, హమాలీ యూనియన్ అధ్యక్షులు నరాల వెంకన్న శ్రీను, నవీన్, శేఖర్, వెంకన్న, వీరయ్యపాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పొల్లగొని వెంకన్న, కిరివి కృష్ణ, పొల్లగొని దుర్గయ్య, శంకర్, మురళి, మోదుగు నర్సిరెడ్డి, మోదుగు రాంరెడ్డి, మోదుగు సువర్ణ, మల్లెగొని రామకృష్ణ, పొల్లగొని రాములు, పదిరే నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యాలయంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు నవీన్‌రావు, గ్రామా శాఖ అధ్యక్షుడు చేనగాని జానయ్య, బంటు రవి, ఎరకల శ్రీధర్, మోదుగు రవీందర్ రెడ్డి, మాలే నవీన్‌రెడ్డి, సిరికొండ మురళి పాల్గొన్నారు.

రైతు దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహించనున్న రైతు దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. శుక్రవారం నల్లగొండ మండలం అప్పాజీ పేట రైతు వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తొండల్వాయి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి మరో 10 లక్షలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి తవవంతుగా రూ. 1 లక్ష విరాళానికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చింత దేవమ్మ, ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ చింత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి నివాళ్లు



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మలిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మరణించారు. ఆయన మృతదేహానికి శుక్రవారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెడుదురి వెంకటరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, సుంకిరెడ్డి నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మెండె సైదులు, మార్కెట్ డైరెక్టర్ రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌గా రాములు

నవతెలంగాణ-కట్టంగూర్



రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌గా చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండగోని రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నియామక పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన రైతు సమన్వయ సమితి మండల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ జిల్లా ముత్తులింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊటుకూరు ఏడుకొండలు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, పలువురు ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్వర్యంలో డప్పుల అందజేత



నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేద డప్పు కళాకారులకు గ్రామ సర్పంచ్ ఇడం రోజా, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాకారులకు డప్పులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి బీమగాని జంగయ్య కళాకారులు తిరుపతయ్య నవీన్ పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెద్దవూర

వడ దెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని నీమా నాయక్ తండకి చెందిన రామావత్ బాలు(33) వ్యవసాయ పనుల నిమిత్తం గురువారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. కొద్దీ సేపైనా తరువాత కడుపులో నొప్పి లేస్తుందని వాంతులు చేసుకుంటు ఉండగా అతని భార్య చికిత్స నిమిత్తం తుమ్మచెట్టు ఎక్స్ రోడ్ వద్ద ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సాగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయారని పోలీసులు తెలిపారు.మృతుడు ఎండలో పనిచేయడం వల్ల ఎండ దెబ్బ తగలటం వల్ల చనిపోయాడు అని మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ప్రయివేటు ఆసుపత్రిపై వినియోగదారుడి విజయం

-15 లక్షల నగదును 9 శాతం వడ్డీ : 20 వేలు కోర్టు ఖర్చులు చెల్లించాలని తీర్పు

నవతెలంగాణ-నల్లగొండ లీగల్

కాన్పుకోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళ్తే నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసి రోగి అనారోగ్యానికి కారణమైన ఆసుపత్రి యాజమాన్యం రోగికి తగిన నష్టపరిహారం చెల్లించడంతోపాటు కోర్టు ఖర్చులు సైత్తం చెల్లించాలని జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెలితే చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన వాసా సాయిలక్ష్మీ తాను గర్భవతిగా ఉండి ప్రసూతి కోసం కోదాడ పట్టణంలోని మేడికేర్ ఆసుపత్రికి మే 16, 2016న వెళ్లింది. అక్కడ నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసి రోగి మరింత అనోరోగ్యానికి గురయ్యేలా చేశారు. కడుపులో కండరాలను కట్ చేయడంతో కడుపు నోపితో పాటు తీవ్రమైన రక్తస్రావం కాగా వారు పేషెంట్ పరిస్థితి విషమంగా ఉందని విజయవాడ, ఖమ్మంకు తీసుకెళ్లాలని సలహా ఇవ్వడంతో వారు రోగి బంధువులు హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ పది రోజులు పాటు రోగికి మెరుగైన వైద్యసేవలు అందించడంతో ఆమె ప్రాణప్రాయస్థితి నుండి బయటపడింది. సాయిలక్ష్మీ ప్రాణాప్రాయస్థితికి రావడానికి మేడికేర్ ఆసుపత్రి వైద్యులు చేసిన ఆపరేషన్ ప్రదాన కారణమని చెప్పడంతోపాటు అక్కడ జరిగిన పోరపాట్లను కూడా వివరించడంతో వారు చేసేది లేక వినియోగదారుల కోర్టును 2017 సంవత్సరములో ఆశ్రయించారు. సుమారు ఆరు సంవత్సరాల పాటు కోర్టులో (కేసు నెం. 54/2017) వాదోపవాదాలు జరగడంతో గురువారం నల్లగొండ వినియోగదారుల కమిషన్ తీర్పు చెప్పింది. అనోరోగ్యానికి కారణమైన మేడికేర్ ఆసుపత్రి డాక్టర్లు గౌరినాద్, నిర్మల మాధురిలు సాయిలక్ష్మీకి 15 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని 9శాతం వడ్డీతో, కోర్టు ఖర్చులు 20 వేలు కూడా చెల్లించాలని తీర్పు ఇచ్చారు. ఈ కేసును పబ్లిక్ ప్రోసిక్యూటర్ కట్టా అనంతరెడ్డి వాదించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీ సిలువేరు విష్ణు ఇరవై లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, శ్రీకాంత్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- కార్యాలయాల వద్ద మామిడి ఆకులతో ఏర్పాట్లు
- రెపరెపలాడిన జాతీయ జెండాలు



నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో అధికారులు, రాజకీయ నాయకులు జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. అంతకుముందు గడియారం సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నాగార్జునసాగర్ దేవరకొండ నకిరేకల్, మిర్యాలగూడ, శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ రవీంద్రకుమార్ నాయక్, చిరుమర్తి



నల్లగొండ

లింగయ్య, భాస్కరరావు, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదన కలెక్టర్లు భాస్కరరావు, ఖుష్బుగుప్తా, ఎస్పీ కే.అపూర్వరావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్‌లో చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపాలిటీలో చైర్మెన్ మందడి సైదిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కేవీ.రమణాచారి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కే.అపూర్వరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తదితరులు పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిటి బండ కవిత, ఆర్ఐ గౌస్ బాబా తదితరులు పాల్గొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రౌతు గోపి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మీ నరసయ్య, లచ్చిరెడ్డి, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ నాగ దుర్గ ప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజశేఖర్‌రెడ్డి, సైదులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో భవనంలో ఎండిఓ శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనిమధ్య సుమన్ సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో జెడిఎ సుచరిత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ హుస్సేన్ బాబు తదితరులు పాల్గొన్నారు. డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్ఓ కొండలరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ లచ్చు నాయక్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా గ్రంధాలయంలో చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి జాతీయ జెండా



నార్కట్‌పల్లి

ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర కర్మాగారంలో జైల్ సూపర్డెంట్ దేవుల నాయక్, జాతీయ జెండాను ఎగరవేశారు. బీఆర్ఎస్ కార్యాలయంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ జన సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డిజెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు సాతీర్ యాదయ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మేక శివ, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీరానాయక్, జిల్లా నాయకులు బోధనం నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కేతెపల్లిలో..

తెలంగాణ ఉద్యమం దేశ చరిత్రలో ఓ అజరామరఘట్టం
ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నార్కట్‌పల్లి : యావత్ తెలంగాణ సమాజం సాగించిన స్ఫూర్తిదాయక ఉద్యమం దేశ చరిత్రలో ఓ అజరామరఘట్టం అని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయాలు జ్ఞానజ్యోతులై వెలుగు బాటలు పరవాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఖేలో ఇండియాలో ప్రతిభను కనపరిచి విశ్వవిద్యాలయానికి రజీత పథకం సాధించిన సాయికి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సభ్యులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళి, శ్రీనివాస్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిర్యాల రమేష్, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య అన్నపూర్ణ, డాక్టర్ అరుణప్రియ, డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ హరీష్ కుమార్, రామచంద్రుడు, డాక్టర్ మచ్చేందర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిశ్రమలలో, పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థలలో శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి,



నల్లగొండ

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన, పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, ఆయా గ్రామాలలో ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో డీఈ వెంకట నరసయ్య, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ



తిపర్తిలో..

వెంకటగిరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ తిరునగర్ భార్గవ్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి శ్రీధర్, పోలీస్ స్టేషన్లలో సిఐలు రాఘవేంద్ర, నరసింహారావు, సత్యానారాయణ, ఇరిగేషన్ కార్యాలయంలో డీఈ బుచ్చిబాబు, ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో కోర్టులలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. 21 రోజులు పాటు జరిగే దశాబ్ది ఉత్సవాల వివరాలను వివరించారు. కాగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో సంక్షేమంలో స్వర్ణయుగం
ఆవిర్భావ దినోత్సవ వేడుకలో వీరేశం

నకిరేకల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమములో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా వెలు గొందిందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అవతరణ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల



మిర్యాలగూడలో..

పట్టణ కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నాగేష్, అవిశెట్టి శంకరయ్య, షీలా రాజయ్య ,బిజెపి నాయకులు చికిలమెట్ల అశోక్, కౌన్సిలర్లు కోఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్



కొండమల్లేపల్లిలో...

కార్యాలయం ముందు ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు మార్కెట్ చైర్మన్ జడల అది మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చండూర్ :స్థానిక మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అర్చనరెడ్డి, జాతీయ జెండా ఎగరవేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి పిలుపు మేరకు చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన దేవతగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి, వడ్డేపల్లి భాస్కర్ సాగర్, మల్లుర్కర్ దేవా, బొమ్మ కంటి శేఖర్, రహీం బాబా, సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, మాస కృష్ణ, కురుపాటి గణేష్, చొప్పరి రాజు, మహమ్మద్ రఫీ, రాపోలు వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల అశోక్, సోము లింగస్వామి, పాలకూరి నాగరాజు, మహమ్మద్ ఖలీల్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.




నకిరేకల్‌లో...

గట్టుప్పల్లో...

గట్టుప్పల మండలం కమ్మగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎంపీటీసీ గొరిగే సత్తయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు నెంబర్లు మాధవోని వీరాస్వామి, డానియల్, కట్ట సతీష్, అంగన్వాడి టీచర్ జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకే పాలన

దేవరకొండ : ప్రజల ఆకాంక్షల మేరకే పాలన కొనసాగిస్తూ అరవై ఏండ్ల అభివృద్ధిని కేవలం తొమ్మిది ఏండ్లలో చేసి చూపించిన సీఎం కేసీఆర్ అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న యావత్ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి సురక్షితమైన మంచినీరు అందిస్తూ తెలంగాణా రాష్ట్రం యావత్ బరతదేశానికే ఆదర్శవంతంగా నిలిచింది అని ఆయన తెలిపారు.కోటి 40 లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీరు అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో గోపి రామ్, డి.ఎస్.పి నాగేశ్వరరావు,జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, పిఏ సి ఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ,సిఐలు ఎం. శంకర్ గౌడ్, పరుశురాం, ఎస్సై సతీష్ ,ముని కుంట్ల వెంకట్ రెడ్డి,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,జయప్రకాష్ నారాయణ, పాల్గొన్నారు. ఆర్డీవో



చందూరులో..

కార్యాలయంలో ఆర్డీవో గోపిరామ్ జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి నాగేశ్వరరావు, పోలీస్ స్టేషన్లో సీఐ శంకర్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ వెంకటయ్య జండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,ఎంపీడీవో శర్మ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజు, జాతీయ జెండాను ఎగరవేశారు .సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహారెడ్డి, దేవరకొండ ఆర్టీసి డిపోలో డిపో మేనేజర్ రాజు ప్రేమ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే నేనా వత్ బాలు



దేవరకొండలో..

నాయక్ ఆవిష్కరించారు. పి ఏ ఎస్ ఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి జెండా ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తిప్పర్తి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణయ్య జాతీయజెండాను ఎగురవేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మీ, వైస్ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నల్గొండలోని పెద్దగడియారం సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్చార్ల సత్యనారాయణ, తాటి శ్రీనివాస్, తుటిపల్లి అంజి, మేకల పరమేష్, దుర్గాప్రసాద్, బచ్చగోని దేవేందర్, మాదగోని వంశీ, వెంకటేశ్వరులు, రాజేంద్ర ప్రసాద్, ఎండీ.అలీ, పెద్ది సైదులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎన్నో పోరాటాల నడుమ ఎంతోమంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ



చిట్యాలలో..

వేడుకలను శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆయా ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ నందు సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో, రైతు వేదిక



నల్లగొండ రూరల్

వద్ద రైతు బంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, ఎస్సై వీరబాబు, ఎంపీడీవో బాల్ రాజ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శనివారం 03 జూన్ 2023





తెలంగాణ ఆకాంక్షలు ఆకాశములోనే మిగిలాయి

- రైతుసంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆశలు,త్యాగాలు ఒకరివిగా, భోగాలు మరొకరివిగా పరిస్థితి మారిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు.జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు అధ్యక్షతన శుక్రవారం స్థానిక ఎంవీ భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర అవిర్భావం జరిగి 10 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది సంబురాలు జరుపుతున్నదని కానీ ఆకాంక్షల మాటేమిటని ప్రశ్నించారు.నీళ్లు, నిధులు, నియామకాలు,ఆత్మగౌరవం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసమే కదా తెలంగాణా ప్రజలు పోరాడిందని ఆ ఆశలు నిరాశలుగా మిగిలాయని పేర్కొన్నారు.నిరుద్యోగుల ఖాళీలు నింపలేదని నోటిఫికేషన్స్ అవినీతి, అక్రమాలకు నిలయమయ్యాయని విమర్శించారు.విద్యాలయాలు, యూనివర్సిటీలు నిధులు లేక ఖాళీలు నింపక కొడిగట్టిపోతున్నాయని పేర్కొన్నారు.పదేండ్ల తెలంగాణలో ఒక్కరికీ ఇండ్ల జాగా ఇవ్వలేదన్నారు.డబుల్ బెడ్రూమ్ పథకం వడకేసిందని చెప్పారు. పోడు భూములన్నింటికి పట్టాలు ఇచ్చే అవకాశం లేదని విమర్శించారు.కార్పొరేట్ కంపెనీలకు, బడా పారిశ్రామిక వేత్తలకు, ప్రభుత్వ భూములు అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. నిరసనలకు తెలంగాణా రాష్ట్రంలో అవకాశం లేదని ధర్నా చౌక్‌లు వద్దంటూ ప్రభుత్వం కత్తి కడుతుందని ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టు, రౌడీ షీటర్ మోపడం, నిర్బంధ పద్దతులు కాంగ్రెస్ హయాం కంటే ఎక్కువగా సాగుతున్నాయని పేర్కొన్నారు.రైతురుణాలు మాఫీ చేస్తామని చేయలేదని తెలిపారు.పంట కొనుగోలు సరిగా లేదని కౌలు రైతులను పట్టించు కోవడం లేదని పేర్కొన్నారు.అవినీతి తారాస్థాయిలో ఉందని విమర్శించారు.కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయలేదని ధ్వజమెత్తారు.ఉద్యోగులకు 9ఏండ్లుగా ప్రమోషన్స్ లేవని ఒక్క మాటలో ఆకాంక్షలు ఆకాశములోనే మిగిలాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిపక్షాలు, ప్రజలు ప్రగతిభవన్ మెట్లెక్కి అడిగే అవకాశమే లేదన్నారు.అధికారాలు అన్ని ఒక్కరి చేతిలో కేంద్రీకృతం అయ్యి, ఇది ప్రజాస్వామ్యమా అన్నట్లుగా పరిస్థితి ఉందని పేర్కొన్నారు.ఈ స్థితిలో సంబురాలు అధికారంలో ఉన్న వారికేనన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కందాల శంకర్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మేదరమేటల వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, స్టాలిన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య మురళి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన మల్లిక

- కొల్లూరి మల్లికకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలపరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కొల్లూరి లింగమల్లు, పిచ్చమ్మల కుమార్తె కొల్లూరి మల్లిక కు రాజస్థాన్‌లోని'సన్ రైజ్ యూనివర్సిటీ' ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది.డాక్టర్ రమేష్‌కుమార్ పర్యవేక్షణలో చేసిన 'ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ ఇంటర్‌వెల్ ట్రెనింగ్ ఎఫెక్ట్స్ ఆన్ వేరియస్ సర్ఫేసెస్ ఆన్ సెలెక్టెడ్ ఫిట్‌నెస్ వేరియబుల్స్ రిలేటెడ్ టు పెర్ఫార్మన్స్ బిట్వీన్ కబడ్డీ ప్లేయర్స్' అను పరిశోధన ఫలితాలను యూనివర్సిటీకి సమర్పించారు.వీటిని పరిశీలించిన అనంతరం యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌మెహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూ అనంతరం బోర్డు సభ్యులు మల్లికకు డాక్టరేట్‌ను ప్రకటించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మల్లిక తన పాఠశాల విద్యను పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు,ఇంటర్ తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు,డిగ్రీ తిరుమలగిరి ప్రగతి కళాశాల యందు పూర్తి చేశారు.అనంతరం బీపీఈడి ఓయూ దోమలగూడ యందు, ఎంపీఈడి కేయూ వరంగల్ నందు పూర్తి చేశారు.గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఐఎస్ కబడ్డీ కోచ్ ట్రెనింగ్ కూడా పూర్తి చేశారు.ఐదేండ్ల నుండి ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.కబడ్డీ క్రీడాకారిణిగా జాతీయ స్థాయిలో ఆడి ఎన్నో ప్రథమ, ద్వితీయ పథకాలను అందుకున్నారు.పట్టుదల ఉంటే పేదరికం అడ్డురాదని నిరూ పించారు.వివాహ అనంతరం కూడా ఎన్నో కష్టాలను అధిగ మించి,పట్టుదలతో ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ సాధించి మహిళలందరికీ ఆదర్శంగా నిలిచిన ,మల్లికను కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పలువురు ఘనంగా సన్మాని ంచారు.ఈ సందర్భంగా మల్లిక మాట్లాడుతూ తన ఎదుగుదలకు సహకరించిన తన భర్త వెంకట్ యాదవ్‌కు, గైడర్ రమేష్‌కుమార్‌కు, ప్రొఫెసర్ డాక్టర్ రామ్ మెహ ర్‌కు, బోర్డు సభ్యులకు ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-మద్దిరాల

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.బాధిత రైతు వల్లపు రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం..తన వ్యవసాయ భావి వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరగడంతో గడ్డివాముతో పాటు చుట్టుపక్కల 10 ఎకరాల వరకు కాలిపోయింది.చుట్టుపక్కల రైతులు అప్రమత్తమై చల్లార్చడంతో పెనుప్రమాదం తప్పింది.సుమారు 100 మోపుల గడ్డి కాలిపోయింది.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.





కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.శుక్రవారం హుజూర్‌నగర్‌లో జరిగిన సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సబ్ డివిజన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ కార్మికులను గుర్తించి వారి సంక్షేమానికి చేయూత నందించాలన్నారు.విద్యుత్ శాఖ పరిధిలో అనునిత్యం విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీసవేతనాలు అందించి రెగ్యులరైజ్ చేయాలన్నారు.అనంతరం పలువురు కార్మికులు సీఐటీయూలో చేరారు.వారికి సభ్యత్వం అందజేసి యూనియన్‌లోకి ఆహ్వాని ంచారు.ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకట నారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్దిఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలో ఈనెల 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత అన్నారు.గురువారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయ సన్నాహక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామాలలో దశాబ్ది ఉత్సవాల లో భాగంగా రెండున జరిగే జెండా పండుగ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి దేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దూపటి అంజలి రవీందర్ ,పి ఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపీడీవో ఉమేష్ చారి ఎంపిఓ మారయ్య, ఏవో వెంకటేశ్వర్లు తోపాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనెల 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, సర్పంచులు,నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్న సందర్భంగా జరిగే జెండా పండుగ కార్యక్రమంలో విధిగా అందరు పాల్గొని జెండాను ఎగరవేయాలని కోరారు.ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆదేశానుసారం కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యమంలా తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న అనంతరం ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి ఉద్యమంల జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి అనంతరం ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని భారతదేశంలో ఇతర రాష్ట్రాల వాళ్లు చూసి అదేవిధంగా అభివృద్ధి సాధించాలని కోరు కుంటున్నారన్నారు.చావు అంచుల చివరి వరకు వెళ్లి తెలంగాణను సాధించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు.హుజూర్‌నగర్ పట్టణంలో మిగిలిపోయిన ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు అన్ని రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లిఅర్చనరవి,కమిషనర్ వెంకటేశ్వర్లు,వైస్‌చైర్మెన్ నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వరరావు, దొంగరిమంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించిన సోనియాగాంధీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు ఎరగాని నాగన్న, టీపీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, కష్టాలశ్రవణ్, బాచమంచి గిరిబాబు, సంపత్‌రెడ్డి,జక్కుల మల్లయ్య, ఎస్‌కె.సైదా, యోహాన్. ముక్కంటి రాములు, ఎస్.చంద్రశేఖర్, జయరాజు, దాసరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలకేంద్రంలో ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.మండలంలోని 17 గ్రామాలలో తెలంగాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

చివ్వెంల: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రంగారావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్,ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు జాతీయపతాకాన్ని



తిరుమలగిరిలో...

ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలందరూ అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలసి మమేకమై రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా మండలవ్యాప్తంగా గ్రామగ్రామాన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీవో గోపి, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సైదులు, సీఈఓ శ్యాంసుందర్‌రెడ్డి, ఏపీఓ నాగయ్య, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, పంచాయతీరాజ్ ఏఈ లింగానాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబునాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, మిర్యాలగోవిందరెడ్డి, లచ్చిరాంనాయక్,శ్రీధర్,దిలీప్, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయసహకారసంఘం కార్యాలయ సిబ్బంది,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో... మండలపరిధిలోని సూర్యానాయక్‌తండాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రజల కోరిక మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధరావత్ పాండునాయక్, పఠాన్, సమీర్, లాలు నాయక్,వీరన్న, తులసీరామ్, నిరోజ, శంకర్, నరేష్, అనిత, విజయ పాల్గొన్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలతో పాటు,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ మేరకు తుంగతుర్తి జూనియర్ సివిల్‌కోర్టులో జడ్జి ఆర్.శాలిని,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,తహసీల్దార్ కార్యాలయంలో,తహసీల్దార్ రాంప్రసాద్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ, మండల వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి బోయినిలింగయ్య, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ డానియల్‌కుమార్, గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజువాణి శ్రీకాంత్‌రాజ్,కాంగ్రెస్ కార్యాలయం నందు టీపీసీసీ నాయకులు గుడిపాటి నర్సయ్య, సొసైటీ కార్యాలయం నందు డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వెలుగు కార్యాలయంలో ఏపీఎం నర్సయ్య ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ కృష్ణ,అదేవిధంగా కళాశాలలో, పాఠశాలలలో ఆయా కళాశాలల ,పాఠశాలల ప్రిన్సిపాళ్లు జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తూ తెలంగాణతల్లి విగ్రహానికి వందనాలు సమర్పించారు.9 ఏండ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలు అభివృద్ధి సంక్షేమఫలాల గురించి నివేదిక వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాల సిబ్బంది, పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'మేరీమదర్'లో...మన సంస్కృతి,సంప్రదాయాలను,తెలంగాణ వైభవాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మండలకేంద్రంలోని మేరీమదర్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ రిన్సీ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలువేసి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటుపోట్లను,రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ రాష్ట్రం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ హెలెన్, ఉపాధ్యాయ బృందం గోపగాని లింగమూర్తి, వీరమల్లు, సతీష్, నబి ,అశోక్, మహేష్, సుకన్య, అనిత, సఫియా, యమున తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...

సూర్యాపేట:నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ నాటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన జాతీయజెండాను ఎగురవేశారు.అనంతరం కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు ఎండి.అంజద్‌అలీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ వేములకొండ పద్మసీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, అబ్దుల్ రహీం,రుద్రంగి రవి,పోలగాని బాలుగౌడ్, పిండిగ విజయ్‌కుమార్, పిడమర్తి మల్లయ్య,అక్కెనపల్లి జానయ్య, నాగుల వాసు,కుందమల్లశేఖర్, నెల్లుట్ల లింగస్వామి,గడ్డం వెంకన్న, ఆలేటి మాణిక్యం, రెబల్ శ్రీను,రావుల రాంబాబు,బైరు నాగరాజుగౌడ్, పందిరివెంకన్న, అన్నయ్య రాము, చెరుకురాము,కోడి శివ, అబ్బాస్,బంధంవిష్ణు, మాడనవీన్, నరేందర్‌నాయుడు,సైదా,ఖాశీం, చెరుకు సాయి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: వాడవాడల రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతులమీదుగా జెండాను ఆవిష్కరింపజేశారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ నిర్వహించి సిబ్బందికి మిఠాయి పంపిణీ చేశారు.పట్టణంలోని కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావులతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది జాతీయ నాయకులు, తెలంగాణ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.అంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముత్యాలు, వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పదేండ్లలో వందేండ్ల అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గపరిధిలోని ఉద్యమకారులకు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్‌రావు, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ 100 మంది నాటి ఉద్యమకారులను పుష్పగుచ్ఛాలతో శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి జెడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య , మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు,తిపిరిశెట్టి సుశీలరాజు, గుండపనేని పద్మ నాగేశ్వరరావు, కందులమధు, మండల మాజీ జెడ్పీటీసీ గరిణే కోటేశ్వరరావు, జెర్రిపోతులగూడెం ఎంపీటీసీ మద్ది పద్మ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాల మాజీ, ప్రస్తుత అధ్యక్షులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో... పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ అంటూ ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పద్మావతి శుక్రవారం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ



హుజూర్‌నగర్‌లో..

కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, లంకెల నిరంజన్‌రెడ్డి,పిడతల శ్రీను, కంపాటి శ్రీను,బాగ్దాద్, శమి, రజనీకాంత్, దావల్, దాదావలి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండల కేంద్రంలోని తహసల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని, జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేశ్, ఎంపీడీఓ శోభారాణి, పంచాయతీరాజ్ డీఈ కొండయ్య, ఏవో గణేష్, ఎస్సై ముత్తయ్య పాల్గొన్నారు.మండలకేంద్రంలో జాతీయజెండాను బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, ఈదుల కిరణ్‌కుమార్, తరాల ఆంజనేయులు,కన్నెబోయిన మల్లేశ్, మండలనాయకలు వడ్డె పరుశరాములు, కుంభం కర్నాకర్, కేశగాని అంజయ్య, బోయని లింగమల్లు, చిల్లర చంద్రమౌళి,సంపెట అశోక్, ఎర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. మండలకేంద్రంతో పాటు పస్తాల, ఫణిగిరి,పసునూరు గ్రామాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబుగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యయాదవ్,మండలనాయకులు యానాల ఇంద్రసేనారెడ్డి,కన్నెబోయిన వెంకటభిక్షం, ఎలమకంటి సోమన్న, కమటం శ్రీనివాస్,పంది శ్రీనివాస్, బుక్క శ్రీనివాస్, చిత్తలూరి వెంకటయ్య మల్లెపాక శ్రీనివాస్,మల్లేపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

మునగాల:మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్‌లాల్, వైస్‌ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఎస్ఐ లోకేష్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మెన్లు తొగరు సీతారాములు, కందిబండ సత్యనారాయణ,వల్లపురెడ్డి రామిరెడ్డి, చందాచంద్రయ్య, మునగాల, కొక్కిరేణి సర్పంచులు చింతకాయల ఉపేందర్,కామళ్ల బుచ్చమ్మ, లిప్ట్ చైర్మెన్లు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పోతుగంటి సోమేశ్వరరావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత సురేందర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజినిరాజశేఖర్,జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని శ్రావంతి సతీష్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.అదేవిధంగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం కార్యాలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలేసి కొబ్బరికాయ కొట్టి జెండా ఆవిష్కరణ గావించారు.అదేవిధంగా కౌన్సిలర్లు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. .అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, మేనేజర్, జూనియర్ అసిస్టెంట్స్, మెప్మా సిబ్బంది,వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.మండలకేంద్రంలో జాతీయజెండాను బీఎస్పీ మండల అధ్యక్షులు మల్లేపాక కృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ సభ్యులు దాసరి శ్రీను, తుంగతుర్తి మాజీ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య, ఉపాధ్యక్షురాలు కమటం శోభాభాయ్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సోషల్ మీడియా తుంగతుర్తి ఇన్‌చార్జి సతీష్, బీఎస్పీ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు ఉడుగు సుధాకర్, అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్,నాగేశ్వర్, వేములలక్ష్మణ్, సీహెచ్.ఆదిత్య, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ...పట్టణంలోని చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంటా అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, సర్పంచులు ప్రేమ్‌ప్రసాద్,రామోజీ, సహకార బ్యాంకు డైరెక్టర్ రంజా,మాజీ జెడ్పీటీసీ కోక్యానాయక్, మండల నాయకులు దూపాటి మల్లయ్య, గుగులోతుసుధాకర్, దొంగరి రవి, పేరాల వీరేష్,కన్నెబోయిన మల్లయ్య, బర్ల సోమ నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ ,ఎల్లమల నాగరాజు, లకావత్ సైదా, యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, పాలబిందెల రవి, జితేందర్, మున్సిపాలిటీ 14వ ఇన్‌చార్జి దొంతరబోయిన నర్సింహ, రామ్‌సింగ్‌నాయక్, ఎల్లయ్య,నర్సయ్య, బోడ్ల వంశీ, రాకేష్, వెంకన్న, ఉపేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: మండలకేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి.పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నర్సింగ వెంకన్నగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి వికాస్‌పాటిల్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్రవెంకన్న,బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎస్ఏ రజాక్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లుయాదవ్,ఐకేపీ కార్యాలయంలో లక్ష్మి, మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలోనూ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,వైస్‌ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి,సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వడ్డాణం మధుసూదన్,వల్లపు రమేష్‌యాదవ్,పాలబిందెల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...మండలకేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ



చివ్వెంలలో...

దినోత్సవం ఘనంగా నిర్వహించారు.భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి పచ్చిపాలు వెంకన్నయాదవ్,కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బరపటి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పాక అమృతమల్లు, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మామునూరు ఉపేందర్‌గౌడ్,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు కూజఎలేష్,శ్యామ్‌రెడ్డి, రేసులింగన్న పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీరుద్దీన్,పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై వైప్రసాద్, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ మండల కార్యాలయంలో అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్,సమత పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నాగులమీరా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలంలోని వివిధ గ్రామపంచాయతీలోను ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ కార్యాలయంలో కుంట్ల సురేందర్ రెడ్డి,ఏఓ శశిధర్‌రెడ్డి, శోభారాణి, సత్యం, పీఏసీఎస్ సీఈఓ రామస్వామి,పోలీస్‌స్టేషన్‌లో యాదగిరిరెడ్డి,గుండగాని సోమేశ్‌గౌడ్, ఏపీఎం మల్లేష్ పాల్గొన్నారు.

అనంతగిరి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చండూరి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తితో రాష్ట్ర ప్రగతిలో సబ్బండ వర్ణాలు మమేకమవుతూ, దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

చింతలపాలెం: మండలవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రంజిత్‌రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాజిద్‌అలీ, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ రియాజ్, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మెన్ రంగారావు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల ప్రజా పరిషత్ అధికారి జోగు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మద్దిరాలలో...



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

శనివారం 03 జూన్ 2023

విడ్డూరం: ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు అనుమతివ్వకపోవడం బాధాకరం

నవతెలంగాణ-రామన్నపేట

తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిన, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వటానికి టీడీపీని స్థాపించి రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చి, ప్రజలకు ప్రభుత్వాలను దగ్గర చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా మండలంలోని వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద చిత్రపత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి సత్తిరెడ్డి , మండల అధ్యక్షులు నీల యాదయ్య, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గణేష్, వెల్లంకి గ్రామశాఖ అధ్యక్షులు నరసింహా, సిరిపురం మాజీ ఉప సర్పంచ్ పున్న వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ- రామన్నపేట



వికలాంగుల కుటుంబానికి 250 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలనిఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగునికి అంతోదయ రేషన్ కార్డు 35 కిలో బియ్యం ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా పది వేల రూపాయల పెన్షన్ కు పెంచాలని కోరారు. ఉపాధి హామీలో 150 రోజులు పని కల్పించి, రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఎన్నారం గ్రామ అధ్యక్షులు జడల లక్ష్మణ్, కార్యదర్శి కలకోటి ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు జెల్లా ఉప్పలయ్య, సహకార కార్యదర్శి ముసుకు తిరుమలరెడ్డి, కోశాధికారి కంబాల పల్లి సైదులు, ఉప్పు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్చగా మట్టి తవ్వకాలు

- అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

నవతెలంగాణ -బొమ్మలరామారం



మండలంలో మత్స్య అభివృద్ధి శాఖ కార్యాలయం ఆధీనంలో ఉన్న చెరువు ల నుండి అక్రమంగా మట్టిని తరలించిపోతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం అన్నారు. మండలంలో పలు గ్రామాలలో విచ్చలవిడిగా మట్టి తర్వాకాలు చేస్తున్నారని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన శుక్రవారం చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క



గుంత 80 నుంచి 100 ఫీట్ల లోతు ఉందన్నారు. నెలల తరబడి చెరువుల నుంచి భూమి నుండి ప్రయివేటు వ్యక్తులు యథేచ్ఛగా చెరువు మట్టిని తరలించకపోతున్నారని, ఇటుకల బట్టీలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. మిషన్ల ద్వారా లోడింగ్ చేసి ట్రాక్టర్ల ద్వారా ఇటుకల బట్టీలకు, వ్యాపార సంస్థలకు అమ్ముకొని లాభాలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు.ఇంతజరుగుతున్నా అధికారులు చూసి చూడనట్టు పోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టితరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌తోనే సుస్థిరపాలన సాధ్యం

- ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ, అభివృద్ధి కృషి చేస్తూ ప్రజలకు సుస్థిర పాలన అందించడం ఒక కేసీఆర్‌కే సాధ్యమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ర్యాలీని ఉమ్మడి జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక పీఎస్ గార్డెన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందని ఆమె అన్నారు. ప్రజలకు ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన బీజేపీ ఏ ఒక్కరి ఖాతాలో కూడా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న బునాది గాని కాల్వ పనులను పూర్తి చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి తమ సొంత డబ్బులు రూ.57 లక్షలతో కాల్వపనులపూర్తిచేయిస్తున్నానని తెలిపారు. ఇల్లు లేని పేదలకు మండలంలోని రెండు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ డి ఎల్ డి ఏ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి జిల్లా డైరెక్టర్లు కోరే బిక్షపతి బీసీ ధనలక్ష్మి ఎంపీటీసీలు యాస కవిత, సత్యనారాయణ సర్పంచులు లగ్గాని రమేష్ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య, సామ తిరుమల్ రెడ్డి, పంజాల స్రవంతి, కోల సత్తయ్య పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్ నాయకులు పి పూర్ణచందర్ రాజు కాలే మల్లేష్, నాతి రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు

మదర్ డెయిరీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మదర్‌డేయిరీలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం పాలకవర్గం ప్రత్యేక దృష్టి సరిస్తోందని నార్మల్ మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ లో పనిచేస్తున్న కార్మికులకు ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకుని దశల వారీగా న్యాయం చేస్తామన్నారు. ఆఫీస్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు 1507 రూపాయలు, అసిస్టెంట్లకు 2777 హెల్పర్ లకు 3012 రూపాయల వేతనాలు పెంచినట్లు తెలిపారు. మార్కెట్లో పోటీ నెలకొన్న నేపథ్యంలో పాల విక్రయాలపై అందరూ దృష్టి సారించాలన్నారు. నార్మల్ మదర్ డెయిరీ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

పుట్టమల్లేష్ గౌడ్‌కు పరామర్శ

మండల కేంద్రంలో శుక్రవారం ఇటీవల అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేష్‌ను శుక్రవారం మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి తో కలిసి ఆలేరు పట్టణంలోని నివాసం వద్ద పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరెడ్డి.శ్రీనివాస్, పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని కోరారు.


ఉత్సవాలు సరే, ప్రజాసమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ- ఆలేరురూరల్

తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలకు ముందు ప్రజా సమస్యలు పరిష్కరించాలని, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం అందే అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 20 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడమే కాక, వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి కేటాయింపులు కూడా చేశారని తెలిపారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు, వారం రోజులలో పరిహారం ఇస్తామని, స్వయంగా ముఖ్య మంత్రి ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు రైతులకు నష్ట పరిహారం అందలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు నాళ్ళమాస తులశయ్య, అంజయ్య రమేష్,రాజు, మల్లేశ్ ,యాదమ్మ,జయమ్మ ,యాదగిరి, దితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ధర్నా

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో వారం రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రైతు వేదిక వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ గత వారం రోజులుగా లారీలు లేవని సాకుతో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, వర్షాకాలం సమీపిస్తున్నందున ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి తెలియజేయగా ఆయన రేపటి నుంచి కొనుగోలు ప్రారంభిస్తామని లారీలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు గడ్డమీద వీరస్వామి గౌడ్, రావి మధుసూదన్ రెడ్డి హిమంత్ రెడ్డి గుండు కృష్ణ బాబురావు కొత్తపల్లి శేఖర్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన గ్యార భాస్కర్ కి సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్ఓసీ చెక్కును శుక్రవారం ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్‌గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్యార రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు, నాయకులు గవ్వల సంతోష్ కుమార్ ,లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భువనగిరిరూరల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పదవ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, రాసాల మల్లేష్ యాదవ్,రైతు సమన్వయ సమితి కన్వీనర్ కంచి మల్లయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, ఏపీవో బాలస్వామి, పి ఆర్ ఏ ఈ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. వాడ యిగూడెం గ్రామంలో సర్పంచ్ గుండు మనిష్ కుమార్ గౌడ్, చందుపట్ల గ్రామంలో చిన్నం పాండు, నాగిరెడ్డిపల్లి గ్రామంలో జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, వడపర్తి గ్రామంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండ సోమరం గ్రామంలో నానం పద్మకృష్ణ గౌడ్, వీరవల్లిలో తంగళ్ళపల్లి కల్పనా శ్రీనివాస చారి, నమాత పెళ్లిలో ఎల్లంల



యాదగిరిగుట్ట

శాలిని జంగయ్య యాదవ్, నందనంలో కడమంచి ప్రభాకర్, బోలేపల్లి గ్రామంలో బుచ్చిరెడ్డి, సిరివేణి కుంట గ్రామంలో పడాల అనిత వెంకటేష్, ముత్తిరెడ్డి గూడ గ్రామంలో మాకోల్ సత్యం యాదవ్, తుక్కాపూర్ గ్రామంలో నోముల పద్మ మహేందర్ రెడ్డి, గౌస్ నగర్ గ్రామంలో ఈర్ల పుష్పమ్మ కృష్ణ, చీమల కొండూరు గ్రామంలో జిలుగు కవితా సతీష్ పవన్, ముస్త్యాల పెల్లిలో యాదగిరి, మన్నె వారి పంపు గ్రామంలో బోయిని పాండు జాతీయ జెండాలను ఆవిష్కరించగా, చందుపట్ల పి ఎస్ సి ఎస్ బ్యాంకులో చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల బ్యాంక్ వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, స్వచ్ఛంద సంస్థల నాయకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో



భూదాన్‌పోచంపల్లి

మండలంలోని చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం వెంకటేష్ అధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మి నర్సింహ రెడ్డి, వైస్ చైర్మెన్ ఎలిమినెటి మల్లారెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, బ్యాంకు డైరెక్టర్లు, గ్రామస్తులు, మల్లారెడ్డి సిరికొండ వెంకటేష్ ,తోటకూర పరమేష్, వల్లపు నరసింహ, గౌర మధు, చీరకంటి సురేష్, జూపల్లి లక్ష్మణ్, చిన్నం ధని, తోటకూరి బాలరాజు, తాడూరు సత్తి, జెట్టి వెంకట్ రెడ్డి, జమ్మూల కూమర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ముందు ఆ పార్టీ మున్సిపల్ , మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి మహతి వైష్ణవి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మి , సుల్తాన్ రాజు, ఆలే నాగరాజు, కామిశెట్టి శైలజ, ఎండి బాబా షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ పాల రమేష్, న్యాయవాదులు తడక మోహన్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, భిక్షం, తాడూరి పరమేష్, ఎండి ఖయ్యూం, శ్రీకాంత్, నాగరాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

రాజాపేట: మండల కేంద్రంలో స్వామి వివేకానంద చౌరస్తా వద్దతెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ



ఆత్మకూర్ఎం

గోపాల్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మెన్ ఉపేందర్, నాగిర్తి రాజిరెడ్డి, గౌటే లక్ష్మణ్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఈశ్వరమ్మ శ్రీశైలం, గోపిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, మరల నాగరాజు,రేగు సిద్ధులు, జస్వంత్, వీరేశం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రాజాపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాన్ని జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగానిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ,జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు సిల్వేరు బాలరాజ్ గౌడ్, భూపతి యాదగిరి ,ఎర్రోళ్ల బాబు, విట్టల్ నాయక్, అంకతి రమేష్ ,రాంజీ నాయక్, చిమ్మి సత్యనారాయణ, రవీందర్ నాయక్ ,రంగా నరేష్, ఆంజనేయులు ,బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : 60 ఏళ్ల ఉమ్మడి పాలనలో వెనుకబడ్డ తెలంగాణను తొమ్మిదేళ్ల పాలనలో అట్టడుగు వర్గాలకు సైతం ప్రభుత్వ సహాయం అందేలా చూసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందని మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,కోటగిరి జయమ్మ ,వంగాల శ్రీశైలం ,బక్క రాంప్రసాద్ ,బండ పద్మ పర్వతాలు అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక ,రాఘవపురం, కొల్లూరు, తూర్పు గూడెం ,శారాజపేట గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ జెండా ఎగరవేసి ఈ సందర్భంగా మాట్లాడారు రైతులు కార్మికులు కుల వృత్తు దారులు మహిళలు మత శిశు అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ కు ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటారని ఆశించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు కంతి మహేందర్, పరిధి పద్మ మామిడాల అనిత అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్ ,తిరుమల చారి, స్వప్న ,ఇందిరా, కనకరాజు విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్ ,నాయకులు కిష్టయ్య, మధు ,దశరథ, సురేష్ , రామకృష్ణ, బండి రాజు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ గ్రామ



రామన్నపేట

పంచాయతీలలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీఅంజయ్య ,జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉదయ్ కిరణ్ జాతీయ జెండా ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ : ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూలపల్లి జనార్ధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బాలెంల విద్యాసాగర్, గూడపు పరమేష్, సీనియర్ నాయకులు బాలెంల సురేష్, పాక సింహాద్రి, మేకల జగన్, బాలెంల అరవింద్, బాలెంల నరేందర్, తదితరులు



ఆలేరుటౌన్

పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎం: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో పాఠశాలలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ తహసీల్దార్ కార్యాలయంలోతహసీల్దార్ జయమ్మ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విలియం కేరి పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి జెడ్పీటీసీ పాఠశాలలో హెచ్ఎం టి గోపాల్ రెడ్డి సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెచ్ఎం పి నర్సయ్య బ్రిలియంట్ పాఠశాలలో హెచ్ఎం పి పావని కోటేశ్వరి బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జె నగేష్, ఎస్ తిరుమల్ రెడ్డి, బి ఉప్పలయ్య, ఎల్ రమేష్, ఎస్ వెంకటేశ్వర్లు, జి మాధవి మల్లేశం గౌడ్, కే సత్తయ్య, పి స్రవంతి శ్రీనుగౌడ్, ఎస్ నరసింహారెడ్డి, జెయాదయ్య, టీ కమలమ్మ లతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి డి పి టీ తహసీల్దార్ జయలక్ష్మి ఆర్ఐ యాదగిరి, జెడ్పీటీసీ కె.నరేందర్ గుప్తా, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో..

రామన్నపేట: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు గంగుల రామ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోదాసు అంజయ్య, కోశాధికారి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శివెంకటేశగారు, ఉపాధ్యక్షులు.



అడ్డగుడూరు



చౌటుప్పల్



చౌటుప్పల్

రంగయ్య,గోవర్ధనచారి, మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ చిత్రపటానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు సంగిశెట్టి బాబు, గురుకు శివ, మహేశ్వర అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి.ఎజాస్, జానీ, వనం రవీందర్, బోయపల్లి మల్లేష్, రాములు, నర్ర అండాలు, యాదయ్య నోముల లింగస్వామి, గోశిక మీనయ్య, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



రాజాపేట

యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జెండాను చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ఆవిష్కరించారు .బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటు చేసిన జెండాను పార్టీ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ఆవిష్కరించారు .కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్లఅయిలయ్య ఆవిష్కరించారు. సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను పార్టీ సీనియర్ నాయకులు పేరబోయిన పెంటయ్య ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి తెలంగాణ ఉద్యమకారుడు ఎరుకల హెమెందర్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయాకార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కౌన్సిలర్లు అరుణ రాజేష్ ,బూడిది సురేందర్ ,సీసా విజయలక్ష్మి కృష్ణ దండబోయిన అనిల్ ,ఆవుల మమత బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ పాపట్ల నరహరి కాంగ్రెస్ నాయకులు బాలరాజు బండారపుబిక్షపతి సిపిఐ



ఆలేరురూరల్

నాయకులు కల్లెం కృష్ణ బబ్బురి శ్రీధర్ జిల్లా జానకి రాములు, పేరబోయిన మహేందర్ పాల్గొన్నారు

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైల్వే గేట్ ఆవరణలో వివిధ కాలనీలలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, గారు పురపాలక సంఘం వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, పురపాలక సంఘం 3వార్డు కౌన్సిలర్ భేతి రాములు,6వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు,కోఆప్షన్ నెంబర్ ఎండి రియాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఇంద్ర కాంగ్రెస్ భవనం నందు పట్టణ అధ్యక్షులు, ఏజాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో, కోర్టు ఆవరణలో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ కట్టేకొమ్ముల సాగర్ రెడ్డి, సెల్ కన్వినర్ నీలం వెంకటస్వామి , మాజీ ఎంపీటీసీ జైనుదిన్,సీనియర్ నాయకులు ఎగ్గిడి యాదగిరి ,జిల్లా కార్యదర్శి వల్లెపు ఉప్పలయ్య,ఎగ్గిడి శ్రీశేలం ,ఎగ్గిడి మల్లయ్య,టౌన్ ఉపాధ్యక్షులు దాడిగే అనిల్,యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్: తెలంగాణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని గ్రామాల్లోని గ్రామపంచాయతీ భవనాల ముందు జెండా ఆవిష్కరించారు. లింగరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పబ్బు నరసింహ, గంగాదారి ఆశయ్య, గంధ మల్ల బ్రహ్మయ్య ఉద్యమ కారులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, ఉప సర్పంచ్ బొడిగే రాజు పంచాయతీ సెక్రెటరీ రేణుక, వార్డు నెంబర్లు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ పురపాలక కేంద్రంలో మండల పరిషత్ మున్సిపల్ కేంద్రంలో రామనంద



వలిగొండరూరల్

తీర్థ యూనివర్సిటీలో స్థానిక పోలీస్ స్టేషన్ పార్టీ కార్యాలయంలో నేతాజీ చౌరస్తా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ సుధాకర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విక్రం రెడ్డి ఎమ్మార్వో కార్యాలయంలో వీరాభాయ్ గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీకోట పుష్పలత. వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తడాకా వెంకటేశం, భారత లవ కుమార్ ,గునిగంటి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన సోనియా...!

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ నాటి యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని నాగార్జునసాగర్ హిల్ కాలనిలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో లేకుంటే ఉద్యమం నిరుగారుతుందని ఆనాడు కేసీఆర్తో పాటు అనేక సంఘాలు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేసింది సంగతి తెలిసిందే అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఆశించిన స్థాయిలో పరిపాలన రావడానికి,పరిపాలన చేయడానికి,అభివృద్ధి సాధించడానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన ఈ ప్రభుత్వాన్ని గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్రెడ్డి, శంకర్నాయక్, రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి, జంగయ్య, బాలాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు విజయ రామారావు, మండల నాయకులు మేకల జగన్రెడ్డి, కుంభం శ్రీనివాస్రెడ్డి, బండి హనుమంతు, పోలే జంగయ్య, కొట్టం శ్రీనివాస్, కొండూరు జంగయ్య, భీమగోని యాదయ్య, జిల్లా శేఖర్, ఇడగోని కృష్ణయ్య, తమ్మడపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఇడగోని వెంకటేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ

మిర్యాలగూడ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాజీవ్ భవన్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజీవ్ చౌరస్తాలో సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శంకర్నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. సోనియా దయతోనే తెలంగాణ సిద్ధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పీసీసీ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి , గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, గుంజ శ్రీను, మండల నాయకులు రవీందర్రెడ్డి ఎల్లారెడ్డి గుండు నరేందర్ బసవయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ పాలూరి ప్రసాద్, బల్గూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ ప్రజల పోరాటాన్ని అమరుల త్యాగాలను అర్థం చేసుకుని ఆంధ్రా పాలకుల ఒత్తిడిలను తట్టుకొని ఎన్నో ఇబ్బందులను సైతం లెక్క చేయకుండా ఇచ్చిన మాటకి కట్టుబడి 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసినా తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దవూర మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కిలారి మురళియాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ఐతగోని సతీష్, నడ్డి ఆంజనేయులు, కోట లక్ష్మయ్య, బైకని లక్ష్మయ్య, కాటపల్లి వెంకటయ్య, పూరేవెంకన్న, పూరే మల్లేష్ పూరే లక్ష్మణ్, మహ్మద్ రంజాన్, పూరే శేఖర్, తర్రి నాగరాజు, ఈద చిన్ని, రాజు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ ను ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్యయాదవ్ అధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోకల దేవదాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఇబ్రహీం, రెముడాల మధు, జంపాల వెంకన్న, శ్రీశైలం, సీనియర్ నాయకులు ముప్పు ముత్తి రెడ్డి, గాలి యాదగిరి, బోడ స్వామి పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మెయిన్ సెంటర్లో జాతీయ జెండాను ఎగురవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల సుకన్య, దైద స్వప్న, బొబ్బిలి నరసింహారెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, విజయ్, ఎండి .రషీద్, సర్వర్ మియా పాల్గొన్నారు.

టీపీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానాలు చూడలేక యుపిఎ ఛైర్పర్సన్ సోనియా గాంధీ నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ప్రసన్న రాజ్, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, పెండెం వెంకటయ్య, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం

నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ


నకిరేకల్

చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ మెయిన్ సెంటర్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, నాయకులు, గుండా జలంధర్రెడ్డి, గుణగంటి రాజు గౌడ్, ఏ మహేందర్రెడ్డి, కోట పుల్లయ్య, కొత్తపల్లి సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణనాయక్, ప్రధాన కార్యదర్శి కలసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, సోషల్ మీడియా కన్వీనర్ పాండురంగ, బొమ్ము సాయి,భాస్కర్ రెడ్డి,వెంకన్న, ముని ఉపసర్పంచ్,యాదగిరి రెడ్డి, పిట్టల తిరుమల్, మాత్రు, తారాసింగ్, నరిరాం, మంగ్యా, నాగ, లక్ష్మణ్, గోపి నాథ్ రెడ్డి, నవీన్ రెడ్డి, సైదులు, రాజు, దేవీసింగ్, కపూర, జబ్బార్, బాలు,దేవు,దాసు, మంగు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెండు మోహన్రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వర్లు, ఎస్సై రంగారెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో తారకరామన్,ఎంపీ ఓ ఝాన్సీ, ఏపీఎం సంకు హరి, ఏపీవో వెంకటేశం, ఏవో స్పందన ఆర్డబ్ల్యూఎస్ ఏఇ వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ సరిత నగేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ పాండు నాయక్ , పోలీస్ స్టేషన్లో ఎస్సై పెద్దపంగ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ శాగం శ్రవణ్ కుమార్రెడ్డిలు శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ అస్గర్అలి, మండల మైనారిటీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం ,మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, బిఆర్ఎస్ నాయకులు శాగం అంజిరెడ్డి, చెవ్వ బ్రహ్మానందరెడ్డి, చెవ్వ నాసర్ రెడ్డి, నాగెండ్ల వెంకటరెడ్డి, శాగం కోటిరెడ్డి, పగడాల పెద్దిరాజు, తిరుమల్ జంగాల లక్ష్మమ్మ, శాగం ప్రమీల, వర్దపాక కళమ్మ ఎంపిడిఓ, తాహసీల్దార్,పోలీసు స్టేషన్ కార్యాలయాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తిచేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాంపల్లి మండలంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాంపల్లి మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల రెవెన్యూ కార్యాలయంలోనూ, జిల్లా పరిషత్ పాఠశాలలో, కస్తూరిబా గాంధీ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి ఏవి రెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది,య పాఠశాల సిబ్బంది పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టర్ : జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టిడిపి నల్లగొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎల్వీ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బొంత రమేష్, తెలు అన్నరవి, కాంచనపల్లి క్రాంతి, దాడి మధుసూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గడియారం సెంటర్ లో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : నీళ్ల నిధులు నియామకాలు తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడి సాధించుకున్న త్యాగాల తెలంగాణలో ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, నరసింహ గిరి రామ పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్, సిపిఐ నాయకులు లెనిన్, యూసుఫ్ మదర్, పద్మలి తదితరులు పాల్గొన్నారు.

7న బట్టి విక్రమార్క పాదయాత్ర

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 7 వ తేదీన నియోజకవర్గంలోని చందంపేట మండలం నక్కలగండి రిజర్వాయర్ నుండి ప్రారంభం కానునట్లు మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సన్నాక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మహా పాదయాత్ర వచ్చే బుధవారం నల్లగొండ జిల్లా చందంపేట మండలం నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలించి అక్కడ నుండి పాదయాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వత్య రమేష్ నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్లు జాల నర్సింహారెడ్డి, దూదిపాల వేణుధర్రెడ్డి, సిరాజ్ ఖాన్, భాస్కర్, దూదిపాల శ్రీధర్రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, యుగంధర్రెడ్డి, యూనిస్, ముక్క మాల వెంకటయ్య, వెంకటేశ్వరరావు, టీ. రుక్మారెడ్డి, సంజీవరెడ్డి, హరికృష్ణ , కొర్ర రామ్ సింగ్ నాయక్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ డిప్లమా కోర్సులకు ఆహ్వానం

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామ భారతి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు సంవత్సరాల హార్టికల్చర్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం పదవ తరగతిలో ఉత్తీర్ణులై 16 నుండి 22 సంవత్సరాల వయసు గల వారు ఈనెల 30వ తేదీ వరకు మండల కేంద్రంలోని గ్రామ భారతి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ఛైర్మన్ నూదిని స్తంభాద్రిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం 9440282102,9849466688 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మపూజలు

చివ్వెంల : మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ రేణుకఎల్లమ్మకు శుక్రవారం కులమత బేధాలు లేకుండా గ్రామస్తులందరూ కలిసి అమ్మవారికి బోనాలను చెల్లించి ప్రత్యేకపూజలు చేశారు.డోలు వాయిద్యాలతో మహిళలు నృత్యాలు చేశారు.గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -పెద్దవూర

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన మాసిన సత్యనారాయణ రెడ్డి(33) మోటార్ సైకిల్ పై కొండ మల్లేపల్లి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. మార్గం మధ్యలో పెద్దవూర శివారులో మల్లేపల్లి వైపు వెళ్తున్న కారు బైకును ఢీ కొట్టగా బైకుపై ఉన్న సత్యానారాయణరెడ్డికి తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి తల్లి తండ్రి ఉన్నారు.